RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి77 పేజీలు 04ఆదివారం31 ఆగస్టు 2025





# జనసేన 'త్రిశూల వ్యూహం

మన సాక్షి గొంతుక డెస్క్ నిస్వార్థంగా పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు, భవిష్యత్తులో బలమైన నాయకత్వం అందించడానికి, నిరంతరం పార్టీ కోసం పనిచేసే వారికి భద్రత అందించడానికి 'త్రిశూల్ వ్యూహం' రూపొందిస్తున్నట్లు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. శక్తి, ధర్మం, రహస్యాలకు ప్రతీకగా ఉండే సంకేతం పరమశివుడి త్రిశూలం. అదే తీరుగా ఈ వ్యూహంతో ప్రతి క్రియాశీలక కార్యకర్తకు జనసేన పార్టీ గుర్తింపు, నాయకత్వం, భద్రత ఇవ్వనున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికలకు మరింత సన్నద్ధత చెందేందుకు, పార్టీ పటిష్టత కోసం ఒక నూతన శక్తిని, నియమాలను అనుసరించి నాయకత్వం కల్పించేందుకు పవన్ కళ్యాణ్ మార్పులు చేర్పులు చేయనున్నట్లు తెలిపారు.


# నేనే ఒరిజినల్ సీఎం..

మన సాక్షి గొంతుక డెస్క్ బీహార్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార యాత్ర పాట్నా సభతో పూర్తి కానుంది. ఈ రోజు యాత్ర సరన్ జిల్లా చాప్రా నుంచి ప్రారంభమై, ఆరా, భోజ్‌పూర్ మీదుగా సాగింది. బీహార్ సీఎం నితీశ్ కుమార్‌ను 'కాపీక్యాట్ సీఎంగా' అభివర్ణిస్తూ ఆరాలో నిర్వహించిన ర్యాలీలో తేజస్వి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నితీశ్ నా విధానాలను కాపీ కొడుతూ.. ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, తేజస్వి ప్రజల్లోకి దూసుకుపోతుంటే.. ఈ ప్రభుత్వం మాత్రం వెనుకబడిపోయింది. మీకు సిసలైన సీఎం కావాలా? లేదంటే నకిలీ సీఎం కావాలా? అంటూ తేజస్వి మాట్లాడారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేశాకే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలి

మన సాక్షి గొంతుక డెస్క్ అక్టోబర్ లేదా నవంబర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుందని చెప్పారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. తప్పకుండా బీజేపీకే అవకాశం ఇవ్వాలని చూస్తున్నారని అన్నారు. బీసీల ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేశాకే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.







# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న బాలయ్య

మన సాక్షి గొంతుక డెస్క్ గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణకు మరో అరుదైన గౌరవం లభించింది. యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో ఆయన పేరును ఇటీవల చేర్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి శనివారం హైదరాబాద్లో జరిగిన ఈవెంట్లో ఆయనకు ప్రతినిధులు గుర్తింపు పత్రం అందించారు. దీంతో పాటే మెడల్ అందించి సన్మానం చేశారు. బాలయ్య పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డెన్ ఎడిషన్లో చేరింది. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ఈ అవార్డుకు ఎంపికైన ఫస్ట్ హీరోగా ఆయన రికార్డు సృష్టించారు

# సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు..



మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.




# అభివృద్ధికి ఒప్పందాలు

మన సాక్షి గొంతుక డెస్క్ కుప్పం ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 6 అవగాహన ఒప్పందాలు జరిగాయి. కుప్పం పరిధిలో వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమం అమలు కోసం ఏజీఎస్-ఐటీసీతో ఒప్పందం చేసుకుంది.



## పసునూరి యాదగిరి సంధ్య దంపతుల అన్నదానం

మనస్సాక్షి గొంతుక ప్రతినిధి తిరుమలగిరి సాగర్ మండలం మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలంలోని రాజవరం గ్రామం లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని పసునూరి యాదగిరి సంధ్య దంపతులు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులైన పి అంజి జి శివ పి శివ డి కొండలు, పి మురళి పి రామకృష్ణ పి నాగయ్య ముక్తేష్ చరణ్ జి కిరణ్ హనుమంతు మరియు గ్రామ పెద్దలు ఎం వెంకన్న చిన్న మైసయ్య పెద్ద మైసయ్య నాగేశ్వరరావు బొర్రా సైదయ్య మరియు చిన్నలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది



## వ్యవసాయ మోటార్ల దొంగలు అరెస్టు

తిరుమలగిరి సాగర్ మండలం మనస్సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం మేజర్ కెనాల్ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్సై వీరశేఖర్ తెలిపారు.నిందితుల నుంచి రూ. 1.35 లక్షల విలువైన 8 మోటార్లు, ఒక బైక్, ఆటోను స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు

## సింగరేణి కార్మికునికి ఘనమైన వీడ్కోలు సత్కారం



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా.ఆర్జి 2 ఏరియాలోని ఎస్%ం% డిసెక్షన్లో ఈరోజు పదవీ విరమణ పొందినటువంటి వివిధ కార్మికులకు బిసి అసోసియేషన్ అర్జీ టు బ్రాంచ్ ప్రెసిడెంట్ డీజీఎంఐడి మురళీకృష్ణ గారు మరియు జనరల్ సెక్రెటరీ నవీన్ ఆధ్వర్యంలో ఎస్%ం% డి. బిసి అసోసియేషన్ ప్రెసిడెంట్ గాలి రవీందర్ మరియు జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీధర్ నాయకత్వంలో మరియు పొలవేణి నరేష్ బీసీ సంఘం రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు ఇతర ప్రముఖులతో కలిసి వారిని ఘనంగా సన్మానం చేసి సాగనంపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బీసీ కుల బాంధవులు మరియు అన్ని ట్రేడ్ యూనియన్లకు సంబంధించిన నాయకులు కూడా పాలు పంచుకున్నారు అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను

## సెప్టెంబర్ 2న ఎన్నికల తుది ఓటరు జాబితా వెల్లడి:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ఎన్నికల తుది ఓటర్ల జాబితసెప్టెంబర్ 2వ తేదీన వెల్లడించనున్నట్లు శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ ల జాబితాపై ఈ నెల 30వ తేదీ లోపు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేయాలని సూచించినట్లు తెలిపారు. తుది జాబితా సెప్టెంబర్ 2వ తేదీన ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరింటెండెంట్ గోపాలకృష్ణ, మండల పంచాయతీ అధికారి గిరిరాజ్, ఉప తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మీడియా సమావేశం



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యపై పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిందితెలంగాణకు వచ్చే కోటాను పూర్తిస్థాయిలో అందించాలని కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందితొమ్మిది లక్షల టన్నుల యూరియా కు గాను నాలుగున్నర లక్షల టన్నులను మాత్రమే ఇచ్చారువిదేశాల నుండి రావలసిన 30 లక్షల టన్నుల యూరియా రాలేదని మంత్రులు తెలపడం జరిగిందికేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యల మూలంగా విదేశీ నుండి యూరియా రావడం లేదుతెలంగాణ రాష్ట్రానికి 50 వేల టన్నుల యూరియాను అందించడం జరుగుతుందని నడ్డా గారు ఒప్పుకోవడం జరిగిందివచ్చే వారం పది రోజుల్లో 25 వేల టన్నుల యూరియాను రాష్ట్రానికి అందిస్తామని చెప్పారుఇప్పటికే రామగుండం ఎరువుల కర్మకారాన్ని సందర్శించి కర్మకారంలో ఏర్పడిన లోపాలను తెలుసుకోవడం జరిగిందికర్మగారంలో తలెత్తిన లోపాలను సవరించి ఉత్పత్తి దశలోకి తీసుకురావాలని ఆదేశించడం జరిగిందిఅధికారుల నిర్లక్ష్యంతో ప్లాంట్ లో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయని కేంద్ర మంత్రులకు వివరించడం జరిగిందిదేశ ప్రధాని గ్రౌండ్ లెవల్ లోకి వచ్చి ఫ్యాక్టరీలో జరిగే లోపాలపై సమగ్ర విచారణ జరిపించాలిబాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలిరామగుండం విమానాశ్రయంపై ఇప్పటికే కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందిఆంధ్రప్రదేశ్ కు ఎనిమిది నుంచి పది విమానాశ్రయాలు ఉంటే తెలంగాణలో మాత్రం ఒకే ఒక విమానాశ్రయం ఉందని వివరించడం జరిగిందిరామగుండం ప్రజల చిరకాల కోరిక నెరవేర్చేందుకు చర్యలు చేపడుతున్నాంరామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిందిత్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఆసుపత్రిని నెలకొల్పాలని కోరడం జరిగిందిపాలకుర్తి మండలం కన్నాల పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కేంద్ర మంత్రులను రైల్వే అధికారులను కలవడం జరిగింది80 కోట్ల నిధులతో నిర్మాణానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందిత్వరితగతిన పనులను ప్రారంభించి ప్రజా రవాణా మెరుగుపడేలా చూస్తాంతెలంగాణ పై కేంద్రం చిన్న చూపు చూస్తుంది.ఎన్నికల సమయంలో ఈఎస్ఐ ఆసుపత్రి కి హామీ ఇచ్చాను.దీని కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రుల కలిసి సమస్యలను వివరించాను.దీంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం వెంటనే 150 కోట్లతో ఈ ఎస్ ఐఆసుపత్రి టెండర్ పనులకు పిలిచిందిఫ్లడ్ ఏరియాల్లో మునిగిన పంట పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుంది.వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలిబిజెపి ప్రభుత్వం ఓటు చోరీ చేసిందని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారుప్రజల్లో ఉనికి లోల్పుతమనే భయం బిజెపి కి పట్టుకుందిప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారుఅంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పక్షన పోరాడుతాంభారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలిఎలాంటి సహాయం కావాలన్న అధికారులను ప్రజాప్రతినిధులకు సమాచారం అందించండి

# వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవు



షాద్ నగర్. మన సాక్షి గొంతుకఫరూక్‌నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బన్సీలాల్ అధ్యక్షతన నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితా సవరణపై విస్తృతంగా చర్చ జరిగింది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిఎస్పీ, సిపిఎం, తెలుగుదేశం తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొని అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూవార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసినవారు గ్రామపంచాయతీ ఎన్నికల జాబితాలో లేకపోవడం ఆందోళనకరం. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వార్డు వైస్ ఓటర్ లిస్ట్ ఉచితంగా ఇవ్వాలి. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడికి ఓటు హక్కు కల్పించాలి. కానీ బిఎల్ఓల నిర్లక్ష్యం వల్ల పలువురికి ఓటు హక్కు లేకుండా పోయింది" అని పేర్కొన్నారు.వెలిజర్ల, కమ్మదనం గ్రామాల్లో ఓటర్ల జాబితాలో భారీ తప్పిదాలు జరిగాయని ఆయన తెలిపారు. ఉదాహరణకు వెలిజర్ల గ్రామపంచాయతీ 8వ వార్డులో ఉండాల్సిన ఓటర్లు తప్పుగా 10వ వార్డులో చేర్చారని, 10వ వార్డులో 2331 నుంచి 2348 వరకు ఉన్న ఓటర్లు గతంలో 7వ వార్డుకు చెందినవారని సాక్ష్యాలతో చూపించారు. "ఒకే వార్డులో ఉండాల్సిన ఓటర్లు రెండు వార్డులు దాటి పక్క వార్డులోకి ఎలా వెళ్లారు? ఇలా తప్పులతో కూడిన జాబితా ఆధారంగా ఎన్నికలు జరపడం అసాధ్యం" అని ప్రశ్నించారు.పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఓలు రాజకీయ పార్టీల నేతలతో కలిసి పని చేసి ఉంటే ఈ తప్పులు జరగేవి కావని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా పారదర్శకంగా సవరణలు చేసి, గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్ యాదవ్, సిపిఎం నాయకులు పి. శీను నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాట్లవత్ లక్ష్మణ్ నాయక్, బిఎస్పీ మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ జయంత్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో వినాయక పూజలు

పాల్గొన్న మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి,ఫీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు

మేడిపల్లి/మన సాక్షి గొంతుకమేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక పూజలు శోభాయమానంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి,ఫీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అతిథులకు శాలువాతో సన్మానించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శ్రేయస్సు నెలకొని, సమాజంలో ఐకమత్యం పెంపొందాలని ఆకాంక్షించారు. పూజలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలనూ చేపట్టాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులను పిలుపునిచ్చారు. సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు,పర్యావరణ పరిరక్షణ, విద్యా సహాయం, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలను జర్నలిస్టులు ముందుండి నిర్వహిస్తే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చీర్ల శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ ,కోశాధికారి మరాటి మల్లేష్,ముఖ్య సలహాదారులు వి సూర్యనారాయణ రెడ్డి,కల్మూరి ఏల్లయ్య,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## బాలాపూర్ మహా గణనాథుని సేవలో... చిక్కిరి శ్రీకాంత్

### జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. ఆలయ కమిటీ అధ్యక్షుడికి సన్మానం

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుని... సీనియర్ జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.... జర్నలిస్టులతో పాటు కలిసి.. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు.. కళ్లెం నిరంజన్ రెడ్డి కి శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... ఆ మహా గణనాథుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై మరియు దేశ ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఉండాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... ప్రజా తీర్పు.. జర్నలిస్ట్ వై యాదగిరి. హైదరాబాద్ ఎస్టేట్ జర్నలిస్ట్ మహేష్ గౌడ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## అల్లు అరవింద్ మాతృమూర్తి కన్నుమూత...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 30 హైదరాబాద్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి దివంగత అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనక రత్నం ఈరోజు ఉదయం తెల్లవారు జామున చివరి శ్వాస వదిలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె వయసు 94 ఏళ్లు విషయం తెలుసుకున్న వెంటనే అల్లు అర్జున్ ముంబై నుండి బయలు దేరి ఇంటికి చేరారు. ఆమె అల్లుడు మెగాస్టార్ చిరంజీవి వారి కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకున్నారు శనివారం మధ్యాహ్నం కోకాపేట హిందూ స్మశాన వాటికలో ఆమె అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## శంకర్‌పల్లికి రానున్న సినీ నటుడు మంచు మనోజ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి పట్టణానికి సినీ నటుడు మంచు మనోజ్ రానున్నారని శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డు క్రిస్టల్ వెంచర్ లోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి సెప్టెంబర్ 1న సోమవారం మధ్యాహ్నం హీరో రానున్నారని, గణపతి పూజలో పాల్గొంటారని తెలియజేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో హీరో ప్రత్యేకంగా పాల్గొంటారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మట్టి పూడిక పనులు చేపట్టిన తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్.



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక 33 వ డివిజన్ లోని మజీద్ వెనకాల బస్తీ వాసుల నివాసాల మధ్య అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మట్టి పూడిక పనులు చేపట్టాలని పలువురు స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించి సమస్యను రామగుండం ఎమ్మెల్యే మరియు మున్సిపల్ అధికారులకు డ్రైనేజీ మట్టి పూడిక కు సంబంధించిన సమస్యను తెలియజేసిన వెంటనే అధికారులు స్పందించి వారి సిబ్బందిని పంపించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మట్టి పూడిక పనులను చేపట్టడం జరిగింది...ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ:-33వడివిజన్ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లవేళల సహాయ సహకారాలు అందించడమే కాకుండా వారికి అండగా ఉంటూ డివిజన్ అభివృద్ధిలో ఎప్పుడూ ముందుంటు అన్ని డివిజన్లో కంటే మన 33 వ డివిజన్ ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ 33 డివిజన్ కు అండగా మన డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధిలో భాగస్వాములైనా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు




## మహిళ ప్రాణాలు కాపాడిన ధర్మపురి బ్లూకోల్ట్ కానిస్టేబుల్ రణధీర్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 30 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందినముప్పిడి అనిత వయసు 50 సంవత్సరాలుశనివారం ఉదయం 10 గంటల సమయం లో కుటుంబంలో కలహాల నేపథ్యంలో రాయపట్నం గోదావరి బ్రిడ్జి వద్ద వచ్చి దూకి ఆత్మహత్య చేసుకోవడాని అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రణధీర్ గమనించి కాపాడారు. అనంతరం ఆమె ఆత్మహత్య ప్రయత్నానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి మహిళ బంధువులను పిలిచి అప్పగించడం జరిగిచాడు. అప్పగించినందుకు బంధువులు ధర్మపురి పోలీసులకు కృతజ్ఞత ధన్యవాదాలు అన్ని తెలిపారు.



## విఘ్నాలు తొలగాలి అభివృద్ధి జరగాలి: కేఎల్ఆర్

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగాలని మహా గణపతిని వేడుకున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ మండలంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. వరుణదేవుడు కరుణించాలని... రైతన్నలు, తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. పూజక్రతువులో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి... మండప నిర్వాహకులు కేఎల్ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ఽ% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి %ఽ% మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ, మోహన్ రెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిశ్వర్ ముదిరాజ్,ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరి రాజు,అల్లె కుమార్ మహేశ్వరం శివగంగ టెంపుల్ చైర్మన్ జిల్లా నాయకులు, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు , మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...




## ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గణనాథుడిని దర్శించుకున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు చేసి, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రతి కుటుంబం ఆనందసంపదలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానిక మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో మనాలి ఠాకూర్ గ అందరితో సత్సమాగమం నిర్వహించారు. భక్తి, విశ్వాసం, సంప్రదాయాలతో కూడిన ఇలాంటి కార్యక్రమాలు ప్రజల ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆమె పేర్కొన్నారు. స్థానికులు మనాలి ఠాకూర్ ఆత్మీయంగా ఆహ్వానించి కాంతల శ్రీనివాస్ రెడ్డి ( ఏ బి సి రెడ్డి). పేరం రమేష్ బాబు మరి స్థానికలు భక్తులు, వారి సాన్నిధ్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



## పాలకుర్తి మండల సమస్యలపై అధికారులకు బిజెపి వినతిపత్రం

మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని// : పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం మండల పరిధిలోని పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పాలకుర్తి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని నాయకులు ఈ సందర్భంగా విమర్శించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి వెంటనే స్థానిక ఎన్నికలు జరపాలని వారు డిమాండ్ చేశారు. అభివృద్ధికి దూరమవుతున్న గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని, రైతులకు యూరియా కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కొత్త పింఛన్లను అమలు చేయడంతో పాటు వికలాంగులకు ఆరువేల రూపాయలు, వృద్ధాప్య మరియు ఒంటరి మహిళలకు నాలుగువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కారణంగా పాడైన సీసీ రోడ్లకు నిధులు కేటాయించి కొత్త రోడ్లు వేయించాలని, కౌలు రైతులకు సంవత్సరానికి పన్నెండువేల రూపాయలు ఇచ్చే వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతి మహిళకు నెలకు 2,500 రూపాయల 'మహాలక్ష్మి' పథకం అమలు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఇదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అన్ని గ్రామాల్లో అమలు చేయాలని, రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసిన వారికి న్యాయం చేయాలని, అలాగే ఫ్రీ బస్సు పథకం కారణంగా ఇబ్బందులు పడుతున్న ఆటోడ్రైవర్లకు వాగ్దానం చేసిన 12 వేల రూపాయల సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బొడ్డు రాయమల్లు, సీనియర్ నాయకులు మల్లేశం గౌడ్, తిరుపతి, కుమార్, రామన్న, సంతోష్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్ లో ఉపాధ్యాయునికి పదోన్నతి పలువురి శుభాకాంక్షలు

(మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్, ఆగష్టు 30 ప్రతినిధి): మహ్మదాబాద్ మండలం, ధర్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి)గా విధులు నిర్వహిస్తున్న శ్రీ గౌటిక కొండారెడ్డి గారు పదోన్నతి పొంది, జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ దేవరకద్రలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా (స్కూల్ అసిస్టెంట్) నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ రోజు మహ్మదాబాద్ మండలం నుండి రిలీవ్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ గౌటిక కొండారెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ రాజు నాయక్ గారు, జడ్‌పిహెచ్ఎస్ జి. మహ్మదాబాద్ జిహెచ్ఎం శ్రీ ఎండి సమి గారు, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్, శేష్యాద్రీ పాఠశాల కమిటీ సభ్యులు శ్రీ అనంతయ్య, శ్రీ బాల్ రాజు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు శ్రీ రహీం, బీసీ సంఘం మండల అధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీ వేణు గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ రాజు నాయక్ గారు మాట్లాడుతూ, శ్రీ గౌటిక కొండారెడ్డి గారు ధర్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో తమ విధులను అత్యంత నిష్ఠగా నిర్వహించారని, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో వారి కృషి అభినందనీయమని కొనియాడారు. ఆయన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా కొత్త బాధ్యతలను కూడా అదే ఉత్సాహంతో నిర్వహిస్తారని ఆకాంక్షించారు. అదేవిధంగా, జడ్‌పిహెచ్ఎస్ జి. మహ్మదాబాద్ జిహెచ్ఎం శ్రీ ఎండి సమి గారు, శ్రీ కొండారెడ్డి గారి సేవలను ప్రశంసిస్తూ, ఆయన కొత్త పాఠశాలలో విద్యార్థులకు మరింత ఉన్నతమైన విద్యను అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, గ్రామస్తులు, స్థానిక సంఘాల నాయకుల మధ్య సామరస్యాన్ని, సహకారాన్ని ప్రతిబింబిస్తూ, శ్రీ గౌటిక కొండారెడ్డి గారి కృషి, సేవలకు గుర్తింపుగా నిలిచింది.



## గంగమ్మ ఒడికి... చిన్నారుల గణనాథుడు

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా గ్రామంలో.... పోతురాజు అనీష్ అయాన్ష్ ఆధ్వర్యంలో.. గంగమ్మ ఒడికి గణనాథుని.. చిన్నారులతో.. అంగరంగ వైభవంగా గణనాథుని తన తల్లి అయినటువంటి.. గంగమ్మ తల్లి వడికి.. చేర్చడం కోసం పిల్లలు పెద్ద ఎత్తున తరలివచ్చి గణనాథుని నిమజ్జనానికి తీసుకెళ్లడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... చిన్నారులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది




## విద్యార్థులతో బర్త్డే జరుపుకున్న రోహిత్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు తనయుడు ఇజ్జగిరి రోహిత్ కుమార్ బర్త్డే వేడుకలు విద్యార్థులతో కలిసి జరుపుకున్నాడు, బండ నాగారం ప్రాథమిక పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థులకు తన బర్త్డే సందర్భంగా భోజనం ఏర్పాటు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులతో నా బర్త్ డే జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, ఉపాధ్యాయులు ఇజ్జగిరి సిద్దయ్యమాట్లాడుతూ , యువత ఇలాంటి కార్యక్రమాలను అలవాటుగా మార్చుకోవాలని, బర్త్డే లు ఎంతో ఆర్భాటంగా చేసుకుంటున్న ఈ రోజుల్లో, ఇలా విద్యార్థులతో కలిసి చేసుకోవడం చాలా సంతోషకరమని ప్రశంసించారు,కార్యక్రమంలో ఇజ్జగిరి రోహిత్ కుమార్ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు ఇజ్జగిరి సిద్దయ్య, అంగన్వాడి టీచర్ రజిత, అటెండర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం31
ఆగస్టు 2025



## షాద్ నగర్ నియోజకవర్గంలో వేగంగా అభివృద్ధి చర్యలు

షాద్ నగర్. ఆగస్టు 30(మన సాక్షి గొంతుక)షాద్ నగర్ నియోజకవర్గంతో పాటు పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.శనివారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాండూర్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి ఆయా నియోజకవర్గాల అభివృద్ధి అంశాలపై వినతిపత్రం అందజేశారు.తాండూర్, పరిగి, షాద్ నగర్ నియోజకవర్గాలకు సంబంధించిన రహదారులు, మౌలిక సదుపాయాలు మరియు పలు అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు."ప్రజల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

## పద్మ శాలి యువజన సంఘమ్ ఆధ్వర్యంలో అన్నదానం...

ఖిల్లా ఘనపూర్ మండల్ ఆగష్టు 30(మన సాక్షి గొంతుక :)వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల్ పద్మ శాలి యువజన సంఘమ్ ఆధ్వర్యంలో వెలిసిన గణపతి దగ్గర అన్న దాన కార్యక్రమం చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో పద్మశాలి యువజన సంఘమ్ నాయకులు క్యామా రాజేష్ క్యామా భాస్కర్ సాక రాఘవేందర్ సాక సాయి పున్న వెంకటేష్ సిరిసాల సాయినాథ్ సిరిసాల రామకృష్ణ శ్రీనివాస్ పల్లటి చంద్రశేఖర్ ఎర్వ శివ కుమార్ గ్రామ పెద్దలు పిల్లలు యువకులు తదితరులు పాల్గొన్నారు..



## మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి గా బోగి నాగరాజు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 30 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కే ఆర్ దిలీప్ రాజ్ పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు :- మదాసి శ్రీధర్ గార్ల ఆదేశాల మేరకు నడికూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి ప్రధాన కార్యదర్శి దొగ్గేల వినయ్ గార్ల ఆధ్వర్యంలో నడికూడ మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి గా బోగి నాగరాజు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో సదానందం సంతోష్ గౌడ్ పరమేష్ కుమారస్వామి మహేందర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఆరకటికెలకు వైన్స్ టెండర్లలో రిజర్వేషన్ కల్పించాలి

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 30 : ప్రభుత్వం నిర్వహిస్తున్న వైన్స్ టెండర్లలో ఆరికటిక కులానికి 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. శనివారం కోరుట్ల అరికటిక సంఘ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆరకటికలు మాంస వృత్తితో పాటు సార విక్రయిస్తూ జీవనోపాధి గడిపేవారు. ప్రభుత్వం సారను నిషేధించడంతో మాంస వృత్తిపై జీవన ఉపాధి సాగించడం భారంగా మారింది. సార వృత్తి లేనివారికి ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది కానీ సారా వృత్తి జీవనోపాధి కలిగి ఉన్న ఆరె కటికలకు గత ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించకపోవడం శోచనీయం. ప్రభుత్వం వెనుకబడి ఉన్న ఆరికటికే కులస్తులను గుర్తించి వైన్స్ టెండర్లలో రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలి.ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు గొడికే అశోక్ పట్టణ అధ్యక్షుడు రాజు, మోహన్ రాములు, శ్రీనివాస్, రాకేష్, నాగరాజు, మహేందర్ ,రాజన్న రమేష్, వంశీ ,శంకర్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలోనుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బీజేపీ పార్టీకి షాక్ ఇచ్చి సబితమ్మ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు పెద్దపులినాగారం గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షులనితో సహా బీజేపీ నాయకులు కార్యకర్తలు పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

ఖిల్లా ఘనపూర్ మండల్ ఆగస్టు 30 (మన సాక్షి గొంతుక: )ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లో సోన్నతి నరేష్ గారు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమం పురవీధుల గుండామేళ తాలలతో,భజనలతో అంగరంగ వైభవంగా జరిగిందిఈ కార్యక్రమం లో భారతీయ జనతయువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరిసాల సాయినాథ్ పాల్గొనడం జరిగింది





## బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం

మన సాక్షి గొంతుక మేడిపల్లి ఆగస్టు 30 : నిన్న బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ ప్రధాని మోడీ తల్లిపై అనుచిత వాఖ్యలను చేసినందుకు నిరసనగ మేడిపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మేడిపల్లి మండల బిజెపి అద్యక్షులు చిట్యాల సురేష్ బీమారం మండల బిజెపి అద్యక్షుడు నాగం శివకుమార్ పార్లమెంటు కో కన్వీనర్ దశరథ్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు తిరుపతి రెడ్డి, ధర్మారెడ్డి ,మ్యాకల రాజు,యస్ యన్ రెడ్డి, లింగారెడ్డి, సీనియర్ నాయకులు,జలపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, మండల నాయకులు, బూత్ అద్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: గాలి కొండలు గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు(రమేష్ బాబు) గౌడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గుర్రంపోడు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.కులమత బేధాలు లేకుండా సామరస్య వాతావరణంలో ఒకరికొకరు పరస్పర సహకారంతో ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు.వినాయక మండపాల వద్ద రాత్రి సమయాల్లో విద్యుత్ స్తంభాల వద్ద కరెంటు తీగల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా కాకుండా డీజే శబ్దాలను అదుపులో ఉంచుకొని ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని అదేవిధంగా వినాయక నిమజ్జన సమయంలో ఎలాంటి అపస్మృతులు జరగకుండా యువకులు అప్రమత్తంగా ఉండి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల కేంద్రంలోని వివిధ వినాయక మండపాల నిర్వాహకులు,మండల కేంద్ర యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లవి స్కూల్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా

మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్, ఆగస్టు 30 ( ప్రతినిధి): మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్ ఎక్స్ రోడ్‌లో ఉన్న పల్లవి స్కూల్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిపూర్వక వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా శనివారం స్కూల్ ప్రాంగణంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో జరిగి, అందరినీ ఆకట్టుకుంది.స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవీలత ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో ఉపాధ్యాయులైన ఎం. వెంకటేష్, పి. సురేష్ కుమార్, విజయ్ కుమార్, బాల నర్సిములు, జాహెదా, కవిత, దివ్య, కావేరి, అశ్విని తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.స్కూల్ ప్రాంగణం గణపతి జయజయధ్వానాలతో మారుమోగింది. భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకాలు ఉత్సవానికి మరింత శోభను చేకూర్చాయి. విద్యార్థులు తమ ప్రతిభను వేదికపై ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు.ఉత్సవం ముగింపు సందర్భంగా గణనాథుని నిమజ్జన శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ శోభాయాత్రలో పాల్గొని, గణపతికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం స్కూల్‌లో ఐక్యత, భక్తి, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా జరిగింది.ఈ ఉత్సవం విద్యార్థుల్లో సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంతో పాటు, వారిలో సృజనాత్మకతను, ఉత్సాహాన్ని పెంచేలా ఉందని ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవీలత తెలిపారు.



## బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు భారతీయజనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్లా క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిన్నటి రోజున రాహుల్ గాంధీ నిర్వహించిన బిహర్ ఓటర్ యాత్ర సభలో నరేంద్ర మోదీ తల్లిని దూషించిన దానికి వ్యతిరేకంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, కరెడ్ల మల్లారెడ్డి,కోల కృష్ణ,కస్తూరి కార్తీక్ రెడ్డి,బాధ నరేష్,చికోటి మహేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు,కరెడ్ల రమేష్ రెడ్డి,మీస శంకర్,నర్ర ప్రశాంత్ రెడ్డి,పెంజర్ల కళ్యాణ్, రాయం రాజు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.లి



# ఘనంగా గణపతి హెూమం, అన్నదానం

మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్/గండీడ్ (ఆగష్టు 30 ప్రతినిధి):గండీడ్ మండల పరిధిలోని లింగాయపల్లి గ్రామంలో శనివారం (ఆగస్టు 30, 2025) గణపతి హెూమం భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో బజరంగ్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి కోసం ఈ హెూమం చేపట్టినట్లు ఆయన సంఘం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దోమ పద్మమ్మ%-%చెన్నయ్య, పిట్ల భారతమ్మ%-%లక్ష్మయ్య, దోమ వర్షిత%-%వెంకటయ్య, శిరీష%-%పాండు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని, గణపతి హెూమంలో ఆహుతులు సమర్పించారు. ఈ హెూమం భక్తిపూర్వక వాతావరణంలో జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గణపతి హెూమం శాస్త్రోక్తంగా నిర్వహించబడింది, ఇది భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని అందించింది.హెూమం అనంతరం, బజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యుడు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయబడింది, ఇది భక్తులకు సంతోషాన్ని కలిగించింది. అన్నదానంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని, ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణపతి హెూమం, అన్నదాన కార్యక్రమాలు గ్రామంలో విశేష ఆనందాన్ని, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో బజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తుల సహకారం కీలకపాత్ర పోషించింది.ఈ హెూమం, అన్నదాన కార్యక్రమాలు గ్రామంలో సామాజిక సామరస్యాన్ని, భక్తి భావాన్ని మరింత బలోపేతం చేశాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



## గోదావరి నదీ తీర ప్రాంతాన్ని పరిశీలించిన జువ్వాడి కృష్ణా రావు

మన సాక్షి గొంతుక మల్లాపూర్ ఆగస్టు 30: కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం లోని ధామ్రాజు పల్లి వాల్గొండ గ్రామాలను శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు సందర్శించారు.గోదావరి నది పరివాహక ప్రాంతమైన ఈ గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడారు గోదావరి నది ఉధృత ప్రవాహం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఇట్టిడి నారాయణరెడ్డి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు నరసయ్య గాజుల రాజారెడ్డి జమాల్ నల్ల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## శ్రీహర్ష సీజన్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//అడిషనల్ కలెక్టర్ రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ మేడం ఆదేశాల మేరకు రామగుండం నగరపాలక సంస్థ పరిధి లోని ఫైంక్ లైన్ ఏరియా మరియు లక్ష్మీపురం జనగామ పరిసర ప్రాంతాలలో నీటి నిల్వ ప్రదేశాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందడానికి కారణమైన దోమలను నిర్మూలించడానికి గాంభూషియ చేపలను నీటి నిల్వ ప్రదేశాలలో వేయడం జరిగింది దీని వలన దోమల లార్వాలను ఈ చేపలు వృద్ధి చెందకుండా నిర్మూలించడం జరుగుతుంది తద్వారా దోమల వల్ల వ్యాప్తి చెందే మలేరియా టైఫాయిడ్ వంటి డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి పరిసర ప్రాంతాలను రక్షించడం జరుగుతుందని ఏరియా శానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏరియా శానిటరీ శ్రీనివాస్ మరియు సిబ్బంది ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణంతోపాటు సహాయ పర్యవేక్షకులు బండారి రవి ఆడెపు శ్రీనివాస్ మరియు సిబ్బంది పరిసర ప్రాంతాల ప్రజలు పి జ్యోతి కిరణ్ చిలుక రమేష్ బుల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు



## ఉద్యోగ విరమణ వీడ్కోలు

ఆగస్టు 30 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం,రామ్ దయాకర్ రెడ్డి రిటైర్మెంట్ సందర్భంగా,రామ్ దయాకర్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నగేష్,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మజ్జిగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు,



## గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కృష్ణారావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 30: కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్ల , మెట్టుపల్లి , పట్టణాలతో పాటు కోరుట్ల , మల్లాపూర్ మండలాల లోని వివిధ గ్రామాల్లో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని గణేష్ మండపాలలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా మంటపాల వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపిలో నుంచి ఎవరు వెళ్లలేదు... కుండే కుమార్



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీల నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఎవరు కూడా నమ్మొద్దని తెలియజేశారు.. బిజెపి పార్టీలో.. యూత్ అధ్యక్ష పదవులే ఉండవు.. రాజకీయ లబ్ది కోసమే... నందిపల్లి గ్రామస్తులను.. పడమటి తండా గ్రామస్తులను.. మరియు పెద్దపులి నాగారం యువకులందర్నీ తీసుకెల్లి.. పార్టీలో ఉన్న వాళ్లే ఎక్కువమందిగా కనిపించి బిజెపిలో నుండి.. బిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టుగా.. తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నటువంటి ఓబీసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ తీవ్రంగా ఖండించారు ప్రజలు అందరూ గమనిస్తున్నారు.. స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలే నిర్ణయిస్తారు అని కుండే కుమార్ తెలియజేశారు



## నూతన కురుమ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

ఆగస్టు 30 మన సాక్షి గొంతుకయాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో కురుమ సంఘం ఎన్నికలు,సంఘ సభ్యుల సమక్షంలోనిర్వహించారు,కమిటీలోఅధ్యక్షుడిగా దొడ్డి నరేందర్, ఉపాధ్యక్షుడిగా కల్లేపల్లి రవి, కడకంచి మల్లు స్వామి, ప్రధాన కార్యదర్శి కావిడే స్వామి,సహాయ కార్యదర్శి జెట్ట సాగర్,కూల్ల కొండయ్య,కార్యవర్గ సభ్యులుగా కుళ్ళ సత్తయ్య,గవ్వల సిద్దులు, కవిడ నర్సయ్య ,దొడ్డి శీను,కాటం కిష్టయ్య ,దొడ్డి అలివేలు,తుప్పది ఆగమ్మ ఎన్నికైన కమిటీ సభ్యులు కురుమ సంఘం ఐక్యత, సంఘ అభివృద్ధి,సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు,గ్రామ పెద్దలు,సంఘ సభ్యులు గవ్వల పోచయ్య,దొడ్డి శ్రీశైలం,కావాడే నర్సయ్య ,రాకల సత్తయ్య,గవ్వల రాములు, పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు,



## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు: శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శనివారం ప్రధాన కూడలిలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిం చారు. సిఐ మాట్లాడుతూ పిల్లల మీద ప్రేమ ఉంటే వారికి వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు. ప్రేమ, గారాబం కంటే ప్రాణాలు ఎక్కువనే విషయం తల్లిదండ్రులు గుర్తించాలని హితవు పలికారు. చిన్న పిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని చెప్పారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీటు బెల్టులు తప్పనిసరిగా ధరించాలని, అతి వేగంగా వాహనాలను నడపరాదని, మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. మైనర్లు వాహనం నడిపినా, మైనర్లకు వాహనం ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ లో ఎస్సైలు దేవేందర్, నరేష్, శ్రీశైలం, కానిస్టేబుల్ లు ఉన్నారు.



## బాలాపూర్ గణనాథుడి సేవలో లక్ష్మారెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ప్రసిద్ధి గాంచిన వరసిద్ధి వినాయకుడిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు.బాలాపూర్ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్న కేఎల్ఆర్... తెలుగు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యములతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అన్నీ పేదలకు అందాలని... రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కిచ్చెన్నగారు కోరుకున్నారు.



## ఘరానా బైక్ దొంగల అరెస్టు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 30 హైదరాబాద్ నగరంలో అనేక బైకు దొంగతనాలకు పాల్పడిన ముఠాను జగద్గిరిగుట్ట పోలీసులు పక్కా సమాచారంతో రైడ్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గత కొంతకాలంగా నగరంలో అనేక బైకులను ఘరానా దొంగలు దొంగిలించి పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న ఘరానా ముఠా సభ్యులు శ్రీధర్ వీర కౌశిక్ గౌడ్ కట్టమణికంఠ శ్రీనివాస్ షేక్ నాగూర్ లను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండి 42 లక్షల విలువచేసే 22 బైకులను సీజ్ చేసి స్వాధీన పరుచుకున్నట్లు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి మీడియాకు తెలిపారు. బాలానగర్ జోన్ లో గత కొంతకాలంగా బైక్ చోరీలకు పాల్పడుతున్న ఈ ముఠా కదలికలను పక్కా సమాచారం మేరకు అరెస్టు చేసినట్లు బాలానగర్ ఏ సి పి నరేష్ రెడ్డి తెలిపారు. బాలనగర్ జోన్ పరిధిలో ముఠా నాయకుడు శ్రీధర్ తన గ్యాంగ్ తో కలిసి అనేక దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించినట్లు ఎసిపి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జగద్గిరిగుట్ట సీఐ ఎస్సైలు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# బి ఆర్ యస్ ముఖ్య నాయకుల సమావేశ కార్యక్రమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగా రెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంత్రిపురారం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పాల్గొన్న రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏ రకంగా పనిచేసుకోవాలి, ప్రజల్లోకి ఏ విధంగా వెళ్లాలి, ఏ అంశాలు ప్రజల్లో చర్చ పెట్టాలి అనే విషయాలు చర్చించి, నాయకులను, కార్యకర్తలను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేసే కార్యచరణ చేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమం లో మండల ఆడాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, బిఆర్ఎస్ నాయకులు మడుపు వెంకటేశర్లు, కలకొండ వెంకటేశ్వర్లు, జంగిలి శ్రీనివాస్, భైరం కృష్ణ, అనుముల శ్యామసుందర్ రెడ్డి, వనజ,సుశీల్ నాయక్, యాదయ్య, సయ్యద్, శేఖర్, దస్తగిరి మరియు త్రిపురారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 39 వ డివిజన్ పనులు ప్రారంభం

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//శాంతినగర.గత 30 సంవత్సరాల నుంచి ఆర్ ఎఫ్ సి ఎల్ వాటరు వర్షపు వ్యర్థం వాటర్ తోటే కాలనీ అంతా కూడా అస్తవ్యస్తంగా ఉన్నటువంటి సందర్భం మనందరికీ తెలిసిందే ఇట్టి ప్రాంతాన్ని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇంచార్జ్ బి. రాజి రెడ్డి ఈరోజు శాంతినగర్ గడ్డమీద ప్రాంతం నుండి కుమ్మరి కుంట మల్లయ్య ఇంటివరకు చల్ పూరి మల్లయ్య కాలనీ బోర్డ్ వరకు సెంటర్ సెంటర్ డ్రైన్ మరియు రోడ్డు కొరకు పనుల కొరకు ఈరోజు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ యువజన విభాగం నాయకుడు పల్లె హరీష్ రెడ్డి రమేష్ సంతోష్ రామకృష్ణారెడ్డి హరిబాబు కుమ్మరి కుంట మల్లయ్య రాజయ్య కొమురయ్య రాజేందర్ విజయ్ శీను కాలనీ ప్రజలు పాల్గొన్నారు



# గ్రామ ప్రజలు-తోటి మిత్రులు కలిసి లక్ష 30 వేల ఆర్థిక సహాయం

ఆగస్టు 30 మన సాక్షి గొంతుకమండలంలో పల్లెర్ల గ్రామా నివాసి అయినటువంటి సంఘపాక శివయ్య కుమారుడు సంఘపాక నవీన్ గత కొన్ని రోజుల క్రితం బైకు యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది,ఆయనతోపాటు చదువుకున్న విద్యార్థులు పదవ తరగతి మరియు ఇంటర్ బ్యాచ్ వాళ్లు 76,000 500/- రూపాయలు ఇవ్వడం జరిగింది,అలాగే పల్లెర్ల గ్రామం తరపున గ్రామ ప్రజలందరూ సానుభూతి తెలియజేస్తూ, సంఘపాక నవీన్ కుటుంబానికి మా వంతు సహాయం చేస్తామని చెప్పి 53,000,500/- రూపాయలు ఇవ్వడం జరిగింది, గ్రామ పంచాయితీ గ్రూపు నుండి వచ్చినటువంటి డబ్బులు మరియు నవీన్ క్లాస్మేట్స్ ఇచ్చినటువంటి డబ్బులు మొత్తం ఒక లక్ష,30'000/- వేల రూపాయలు సంఘపాక నవీన్ వాళ్ళ భార్య సంఘపాక సంధ్య మరియు వాళ్ళ పిల్లలకు డబ్బులు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రవికుమార్, మోత్కూర్ శేఖర్,తండా మల్లేష్,సంఘపాక సతీష్, నాయిని రామ్మోహన్ రెడ్డి, సంఘపాక నరసింహ,మేడి చంద్రయ్య,వస్తుపుల వెంకటయ్య,వస్తుపుల నరసింహ,సంఘపాక ఎల్లమ్మ, సంఘపాక జయమ్మ,మేడి శ్రీనివాస్,వస్తుపుల పాపయ్య తదితరులు పాల్గొన్నారు,

## కె.పి.హెచ్.బి లో జరిగింది హత్య కాదు




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 30 హైదరాబాద్ కె.పి.హెచ్.బి కాలనీలో హత్య జరిగిందని పుకార్లేసిందని అది హత్య కాదు ఆత్మహత్య అని కూకట్ పల్లి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఆ దంపతులిద్దరూ వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయి గత నాలుగు నుండి ఎనిమిది రోజులుగా ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నారని అది విచారణలో వెల్లడైందని ఆయన వివరించారు. మృతుడి ఒంటిమీద కత్తితో కోసుకున్నాడని ఎక్కువ రక్తస్రావం జరగడంతో అతడు చనిపోయాడని ఏసిపి తెలిపారు. అతని భార్యకు తక్కువ తీవ్రతతో కట్ చేయడం వల్ల ఆమె ప్రాణాలతో బయటపడ్డారని ఇది ముమ్మాటికి ఆత్మహత్య అని ఆయన వెల్లడించారు దంపతులు రామకృష్ణారెడ్డి రమ్యకృష్ణ గుంటూరు ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించామని ఏసీబీ రవి కిరణ్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.

## దేశ భవిష్యత్తు యువత చేతిలో తీసుకోవాలి

# యువత దేశానికి వెన్నెముక




మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా యువత దేశానికి వెన్నుముక అని భవిష్యత్తు వారిది కావాలని టి ఆర్ జి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ అన్నారు.హాలియా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో టిఆర్జిఎస్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రభుత్వ చదువులు -ప్రవేట్ చదువుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవ, విద్య, ఉపాధి, రాజకీయాల్లో ముందంజ వేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. వారు సృజనాత్మక ఆలోచనలు, కష్టపడి పనిచేసే తత్వం కలిగినవారు. కాబట్టి దేశ నిర్మాణంలో వారు పాలుపంచుకోవడం అత్యవసరం అని అన్నారు.ఆయన యువతకు పిలుపునిస్తూ, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి, చదువులో మరియు కెరీర్‌లో శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామీణ స్థాయిలోనూ, పట్టణ స్థాయిలోనూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. విద్యార్థులు క్రమం తప్పకుండా రోజు కాలేజీలకు హాజరై, ఇప్పటినుంచే ప్లాన్ ప్రకారం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణతులై హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క పేరును నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్జిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జటావత్ చంద్రుడు నాయక్, టి ఆర్ జి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# 25 ఏళ్ల విశిష్ట సేవల అనంతరం పదవీ విరమణ

## కటారపు వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం

తిరుమలాయపాలెం, ఆగస్టు 30 ( మన సాక్షి గొంతుక)విద్యాశాఖలో 25 సంవత్సరాల పాటు నిరంతరమైన సేవలందించి జిల్లా విద్యా అభివృద్ధికి విశేష కృషి చేసిన ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కటారపు వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచరులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం నిర్వహించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 12 సంవత్సరాలపాటు తిరుమలాయపాలెం మండలంలో సేవలందించిన సమయంలో ఆయన ఎటువంటి మచ్చలేని, క్రమశిక్షణాత్మక అధికారిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన కృషితో పథక పనుల్లో పారదర్శకత నెలకొని, పేద ప్రజలకు ఉపాధి హామీ మరింత బలపడిందని పలువురు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కేంద్రంలోని అధికారులు, ఫ్రంట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. వారు శాలువా కప్పి వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు.ఆయనతో పాటు భార్య విజయలక్ష్మి కూడా కార్యక్రమానికి హాజరై అందరి శుభాకాంక్షలు అందుకున్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆయన అనుభవం సమాజ సేవకు ఉపయోగపడాలన్న ఆకాంక్షను పాల్గొన్నవారు వ్యక్తం చేశారు.

# వినాయకుడి దర్శనం కోసం మెట్రో టైమింగ్స్ పొడిగింపు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 30 హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఉన్న భక్తులు ఖైరతాబాద్ గణేశుడి దర్శనం కోసం వేలాదిగా తరలి వస్తున్న క్రమంలో మెట్రో రైల్ టైమింగ్స్ ప్రత్యేకంగా పొడిగించారు. అన్ని టెర్మినల్ స్టేషన్ నుండి చివరి రైలు రాత్రి 11 గంటల 45 నిమిషాలకు బయలుదేరనుంది. వినాయక మండపాల దర్శనాలకు వచ్చే భక్తుల సౌకర్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెట్రో అధికారులు మీడియాకు తెలిపారు. ఎక్కువ సమయం భక్తి సౌకర్యం కోసం ఈసౌకర్యాన్నివినియోగించుకోవాలంటూ భక్తులకు మెట్రో అధికారులు సూచించారు. అలాగే మహాగణపతి శోభాయాత్రకు భారీగా జిహెచ్ఎంసి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వచ్చేనెల 6న జరిగే గణపతి శోబయాత్రకు అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. క్రేన్లు 134 మొబైల్ క్రేన్లు 269 హుస్సేన్ సాగర్ వద్ద పడవలు 9 డి ఆర్ ఎఫ్ 16 టీములు గజ ఈతగాళ్లు 200 గణేష్ యాక్షన్ టీమ్స్ 160 పాశుద్ధ్య కార్మికులు 14490 మంది మినీ టిప్పర్లు 102 జెసిబిలు 125 స్విప్పింగ్ యంత్రాలు 30 మొబైల్ టాయిలెట్స్ 310 లైటింగ్ పాయింట్లు 56187 వైద్య శిబిరాలు 9 ఏర్పాట్లు చేసినట్లు జిహెచ్ఎంసి అధికారులు తెలియజేశారు.

## ఏఎంసి వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ కు క్షమాపణ

# చెప్పిన ఫిర్యాదు దారుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మట్టి తరలిస్తున్న దండుగుల కృష్ణ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ పై శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన దానికి క్షమాపణ చెప్పడం జరిగింది. మంకాల కర్ణాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయంపై దండుగల కృష్ణ శనివారం వివరణ ఇస్తూ తను చేసిందంతా అసత్య ఆరోపణలని, తన ఫిర్యాదుని వెనక్కి తీసుకున్నారు.విలేకరి ప్రోత్బలంతో ఆరోపణలు చేశానని వివరణ ఇచ్చారు. తాను ఉద్దేశపూర్వకంగా చేయలేదని, ఇలాంటి అసత్య ఆరోపణలు ఇంకెప్పుడూ చేయనని అందరికి సమక్షంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ కు బహిరంగ క్షమాపణ కోరుతున్నానని తెలిపారు. ఆయన ప్రతిష్టకు ఎలాంటి భంగం కలిగిన దానికి పూర్తి బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు.



## విఘ్నేశ్వరుడికి ఫోటోగ్రాఫర్ రంజాన్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం

మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్, (ఆగస్టు 30, ప్రతినిధి): మహమ్మదాబాద్ మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫోటోగ్రాఫర్ రంజాన్ అలీ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, గణపతి దేవునికి విశేష పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు భజనలు, ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంప్రదాయ రీతిలో గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి, పుష్పాలు, పత్రాలతో అలంకరించి, ధూపదీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. గణపతి దేవునికి పసుపు, కుంకుమ, అక్షతలు, ఫలాలు, ఉండ్రాళ్లు, కుడుములు వంటి నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమం భక్తిపూరిత వాతావరణంలో జరిగింది.అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గణేశ నవరాత్రి ఉత్సవాలను 3, 5, 9 లేదా 11 రోజుల పాటు జరుపుతూ, చివరి రోజున గణనాథుని నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జన ఊరేగింపు కోసం గ్రామస్తులు ఉత్సాహంగా సన్నాహాలు చేస్తున్నారు. ఊరేగింపులో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.పూజా కార్యక్రమం అనంతరం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రంజాన్ అలీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సంఘం సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అన్నదానంలో వివిధ రకాల పిండివంటలు, అన్నం, పప్పు, కూరలు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని, గణనాథుని కృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ, "విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో సమస్త విఘ్నాలు తొలగి, గ్రామంలో సుఖసంతోషాలు నెలకొనాలని కోరుకుంటున్నాము. రంజాన్ అలీ కుటుంబ సభ్యుల సహకారంతో ఈ పూజలు, అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగాయి. రంజాన్ అలీని గణేష్ మంటప వివాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు, భక్తుల సహకారం మరువలేనిది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, గణపతి దేవుని ఆశీస్సులు పొందారు. ఈ ఉత్సవం గ్రామంలో భక్తి, సామరస్య వాతావరణాన్ని నింపింది.



# క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు డి.ఎస్.పి శివరామిరెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి నల్గొండ జిల్లా నల్లగొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి సమాజంలో ప్రతి పౌరుడు శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం కొరకు ఆటలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల విజేతలకు ఆయన తన కార్యాలయంలో బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరామిరెడ్డి మాట్లాడుతూ:శారీరక శ్రమనే ఆరోగ్యానికి మూలం. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. అని అన్నారు.జిల్లా క్రీడలు %డ% యువజన శాఖ ద్వారా జరుగుతున్న పోటీలు అభినందనీయమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని అవుట్‌డోర్, ఇండోర్ స్టేడియాలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటంతో

అందరూ వాటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా క్రీడల అధికారి ఎం.డి. యాకూబ్ అలీ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల పోటీలకు సిద్ధం చేస్తామని తెలిపారు.విజేతలు:

మొదటి బహుమతి: నాగరాజు మంగత నాయక్ రెండవ బహుమతి: శ్రీను మూడవ బహుమతి: కృష్ణ,ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాలడుగు నాగార్జున, ప్రభాకర్ రెడ్డి, హనుమంతరావు, ప్రభాకర శర్మ, హరి తదితరులు పాల్గొన్నారు



## నిరుపేదలకు అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మదికాల లక్ష్మి (70) అనారోగ్యంతో మృతి చెందారు.దత్రపు జయరాజు అనారోగ్యంతో మృతి చెందినారు.వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజికవేత్త పోతుల రాములు యాదవ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు రుణపడి ఉంటామని తెలియజేశారు.వీరి వెంట బుడిగే,రామచంద్రం, రేణిగుంట సత్యనారాయణ, శ్రీపతి అనిల్ కుమార్, కోక్కలకొండ సిద్దయ్య, కోక్కలకొండ లింగయ్య, మామిడి ఐలయ్య, దొమ్మాట వెంకటేష్, గడ్డం వీరయ్య, సుఖాన్ని పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బాలికలను సన్మానించిన క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:నగరంలోని పికెట్ స్కూల్ లో జరిగిన 54వ జాతీయ స్థాయి అండర్ 19 రోప్ స్కిప్పింగ్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన అక్కా చెల్లెళ్ళు సత్తా చాటారు.25 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో శ్రీబిందు,శ్రీసింధులు జాతీయ స్థాయి అవార్డు సాధించారు.ఈ సందర్భంగా వారిని తెలంగాణ రాష్ట్ర క్రీడశాఖమంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు సన్మానించారు.మునుముందు కూడా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,బలరాం రెడ్డి,శరత్ బాబు,బాలికల తల్లిదండ్రులు డా.జ్యోతిజైపాల్ నాయక్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో (11 సంవత్సరాల) బాలుడు మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల గ్రామం, కె.వి. కాలనీ లోని గణేష్ మండపంలో దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది.దండెం మణికంఠ (11 సంవత్సరాలు) విద్యుత్ వైరు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రజలకు సూచనలు:మండపాలలో విద్యుత్ పనులు ఎలక్ట్రిషియన్ ద్వారానే చేయించాలి.తెగిన బహిర్గతమైన వైర్లు వాడకూడదు.పిల్లలను విద్యుత్ పరికరాలకు దగ్గరికి అనుమతించవద్దు.గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.హాలియా పోలీస్ స్టేషన్, నల్గొండ జిల్లా

## విగ్నేశ్వరుడి పూజలో



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామ శివారులో గల సఫైర్ అపార్ట్మెంట్ లో శనివారం విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజలో ప్రముఖ వ్యాపారస్తుడు మహిపాల్ రెడ్డి, ఐబిఎస్ కళాశాల ప్రొఫెసర్ అంజిరెడ్డి దంపతులు పాల్గొని, విగ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ లంబోదరుని యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్, మాణిక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మధు రెడ్డి, అర్జున్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, నర్సింలు, మౌనిక రెడ్డి పాల్గొన్నారు.



## ముంపు గ్రామాలను సందర్శించిన బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా, నాగపూర్ ఇటీవల కురిసిన వారి వర్షాలకు నష్టపోయిన ముంపు గ్రామాలను సందర్శించిన బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు అన్నారం బ్యాక్ వాటర్ వల్ల వరి పంట పొలాలపై నష్టం ప్రభావం చూపుతుందని,రైతుల నుంచి భూములు ప్రభుత్వం కొనుగోలు చేసి కరకట్ట పూర్తి చేయకపోవడంతో వరిపంట వరద నీటిలో మునగడంతో సుమారు 150 ఎకరాల పంట నష్టం జరిగిందని, ఇంతవరకు ఏ రాజకీయ నాయకుడు ఏ అధికారి కూడా పట్టించుకోని పరిస్థితని, ఇది మూడవసారి నీట మునగడం, పంట నష్టం కింద ఒక్క రూపాయి కూడా వచ్చింది లేదని అన్నారు.వారిద్దరు మాట్లాడుతూ వెంటనే నాగపూర్ గ్రామ రైతులకు పంట నష్టం కింద ఎకరానికి 25వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలి వెంటనే కరకట్ట పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి రత్న లక్ష్మీనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు రాపర్తి వెంకన్న, జాడి తిరుపతి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆలం బాపు, మండల ఉపాధ్యక్షులు అన్నాల మల్లేష్, బూత్ అధ్యక్షులు దాదా సాయికుమార్,ఉపాధ్యక్షుడు నస్కురి శ్రీనివాస్, ఇరుదండి సత్యం, దాదా ఓదెలు, మండల శ్రీరామ్, దాదా మహేష్ ఇరుదండి మహేష్, బీజేపీ కార్యకర్తలు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల జాబితాలపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధారాణి మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులతో జాబితాలపై చర్చించారు. ఆయా గ్రామ పంచాయతీల జాబితాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. హాజరైన నాయకులు జాబితాలో దొర్లిన పొరపాట్లను అధికారులకు దృష్టికి తెచ్చారు. సమావేశంలో నాయకుల అభ్యంతరాలు సలహాలు సూచనలు స్వీకరించామని ఈ మేరకు జాబితాలను సవరించనున్నట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు అభ్యంతరాల స్వీకరణకు శనివారం సాయంత్రం 5 గంటల వరకు గడువు ముగిసిందని చెప్పారు. సవరించిన తుది జాబితాలను సెప్టెంబర్ 2న ప్రదర్శించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీఓ శ్రీలత, సూపరిండెంట్ శైలజ, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు



## ప్రభుత్వం యూరియా సరఫరా చేసి రైతులను అదుకోవాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి అదుకోవాలని మేడిపల్లి సహకారసంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో అమే విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు రోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరిగుతున్నారని అన్నారు. వచ్చిన యూరియా గంటలోపె అయి పోతుందన్నారు. యూరియా కోసం వచ్చిన రైతులు గత్యతరం లేక వేనుదిరిగి పోతున్నారని పెర్కోన్నారు. రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు. రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పత్తి, వరి తదితర వంటలను వేశారు. సిజన్లో యూరియా వేయక పోతే రైతు నష్టపోయే అవకాశం ఉంది దీనిని అర్థం చేసుకోని ప్రభుత్వం రైతులకు సరివడా యూరియాను సరఫరా చేయాలన్నారు. కోరత లేకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల సహాయంతో పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంలో విఫలమైందనే విమర్శలు వినవస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో యూ రియా సరఫరా చేయడంలో. విఫలమయ్యారని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు.



## పాఠశాలలలో క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...

తిరుమలాయపాలెం ఆగస్టు 30 (మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గంగా ప్రసాద్ రిటైర్మెంట్ వేడుకలలో భాగంగా క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని ఇవ్వటం ఇవ్వటమే కాక ఐక్యతను పెంచుతాయి సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గంగా ప్రసాద్ రిటైర్మెంట్ వేడుకలలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెంలో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న దోనవాన్ గంగా ప్రసాద్ పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని కుల, మత ,లింగ ,వర్ణ వివక్షత లేకుండా విద్యార్థులలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి క్రీడలు తోడ్పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు సైదులు, చంద్రకళ, షబానా, సుజాత ,కవిత, పాపారావు, రాజేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏవి నాగేశ్వరరావు, నరేందర్, కట్టా శ్రీనివాస్, హమీద్, శ్యామ్ కుమార్, శోభన, గోపమ్మ, కృష్ణ కళ, విజయలక్ష్మి, శ్రీదేవి, శేషఫని, హను మంతు రఘుబాబు, ప్రసాద్, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై

తిరుమలాయపాలెం ఆగస్టు 30 (మన సాక్షి గొంతుక )తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రైస్ మిల్ బజార్ నందు శనివారం యువ విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రైస్ మిల్ బజార్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పూజలందుకుంటున్న గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై కూచిపూడి జగదీష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎంతో ఆనందోత్సవాల నడుమ జరుపుకునే ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు భక్తి భావంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరినారు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తొమ్మిది రోజులు వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. యువకులు పెద్దవారు ఈ సాంప్రదాయ బద్దంగా జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాల ద్వారా సమాజంలోభక్తి భావాలు పెరిగి చెడు దురాలవాటులకు దూరంగా ఉండటానికి ఒక వేదికగా ఉండాలని సూచించినారు. వినాయక మండపాల వద్ద జరిపే అన్నదాన కార్యక్రమం ఎంతో పవిత్రమైనదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ వినాయకుడి కృపకు అందరూ పాత్రులు కావాలని ఈ సందర్భంగా కోరినారు ఈ కార్యక్రమంలో యువ విగ్నేశ్వర యూత్ సభ్యులు జాల మల్లేశ్వరరావు ప్రవీణ్ రామారావు హరీష్ నరేష్ రమేష్ కృష్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణం 20వ వార్డు చెందిన నోముల యాదగిరి కి 60 వేల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసరం వార్డు మాజీ కౌన్సిలర్ జుకంటి లక్ష్మి శ్రీశైలం,వార్డు అధ్యక్షులు దావేర రాజు,ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం తదితరులు లబ్ధిదారునికి చెక్ ను శనివారం అందిచడం జరిగింది.

